BOOK POST- PRINTED MATTER

Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 10 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 జనవరి 16-31 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది.

★ నీకుమారుడు నిన్ను మహిమ పరచునట్లు నీ కుమారుని మహిమపరచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అను గ్రహించునట్లు సర్వ శరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.

*(గత సంచిక తరువాయి.....)*

అంతగా దేవుడు ఆయనను హెచ్చించి అధికారమిచ్చినట్లు నేటికి సుమారు 1900 సంవత్సరాల క్రితం వ్రాయబడిన బైబిలు వాక్యం మీరు చదివారు. దాని నెరవేర్పు ఈనాడు స్పష్టంగా లోకానికి కనబడుతుంది. యేసుక్రీస్తు మాటలు జీవం గలవి. వాటికి మరణం లేదు. ఆయన పలికిన మాటలుగా బైబిల్లో గల కొన్ని వచనాలను చూద్దాము.


ప్రియులారా! ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకంలో జీవించి, మరణించి, మరణాన్ని జయించిన సజీవుడైన దేవుని కుమారుడని బైబిలు చదివిన వారికెవరికైననూ సులువుగా అర్థమవుతుంది. దాన్ని బట్టి ఆయనను మరణాన్ని శాసించినవారుగా గ్రహించగలం. కాబట్టి ఆయనను అంగీకరించిన మనం కూడా మరణం నుండి జీవానికి దాటి పోదుమని ఆయన మాటను బట్టి నమ్ముతున్నాం. నిత్యజీవానికి అనగా పరలోకపు దేవుని చెంతకు మనల్ని చేర్చే మార్గదర్శులని కూడా బైబిలు ఆయనను గురించి సాక్ష్యమిస్తుంది. అంతేగాని ఆయన మతస్థాపకులు కారని గ్రహించాలి. ఆయన మతాన్ని

*2లో...*

## ఘనంగా జరిగిన గణతంత్ర వేడుకలు



దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాపాడిన దేవునికి స్తోత్రము. మునుపటి సంచికలో రాష్ట్ర శాంతి భద్రతలకోసం, సుపరిపాలనకోసం మేము ప్రార్థించుటయే గాక పాఠకులను కూడా ప్రార్థించమని కోరాం. అనేకులు ప్రార్థిస్తున్నామన్న వారి స్పందనను మాకు తెలిపారు. అందుకు వారికి వందనాలు. ఇకపై కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు, నాయకులు సుపరిపాలన అందించేందుకు మన వంతు సహకారం మనం అందించాలని రాష్ట్ర క్రైస్తవులను, పాఠకులను మరోసారి కోరుతూ..... ఎల్లప్పుడు మా మనవి వింటూ మమ్మలను బలపరుస్తున్న పరలోకపు తండ్రియైన దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తు వారికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం.





క్రైస్తవనాడు క్యాలండర్లు/పోస్టర్లు మరియు పాకెట్ క్యాలండరు అనేకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిందని చెప్తుంటే ప్రభువు నాకప్పగించిన భాధ్యతను బట్టి తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. అట్టి ధన్యత మా కుటుంబానికిచ్చిన దేవునికి స్తోత్రము. క్రైస్తవనాడు మరింత విస్తరించేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోవాలని మరోసారి కోరుతూ.... - ఎడిటర్

<u>గమనిక :</u> పోస్టర్లు, పాకెట్ క్యాలండరు జనవరి రెండు పేపర్లతోను పాఠకులకు అందజేస్తున్నాం.






★ యెహోవా, నాతో వ్యాజ్యమాడువారితో వాజ్యమాడుము నాతో పోరాడువారితో పోరాడుము

## క్రైస్తవేతర పండితుల మధ్య ఇంటర్ ఫెయిత్ డైలాగ్

వేదికపై దేవుని వాక్యమైన యేసుక్రీస్తును వెల్లడి పరుస్తున్న

**రెవ.డా.ఎం.ఎ.పాల్**


తేది : జనవరి 31 సాయంత్రం 6:15 గం॥ల నుండి

వేదిక: టర్నర్ చౌల్ట్రీ, సూపర్‌బజార్ ఎదుట, విశాఖ.

వాక్యం వెల్లడైతే వెలుగు కలుగునన్నది బైబిలు భావం. అది మనకెంతో సంతోషాన్నిస్తుంది. విన్నవారందరూ ఆ వెలుగును చూడాలి, వెలిగింపబడాలి. ప్రభువైన యేసుక్రీస్తు మన యెడల చేసిన కార్యాలను, దేవుని మహిమను అందరూ చూచి గ్రహించేట్లు ఏక మనస్సుతోను, ఏకాత్మతోను, ఏక హృదయంతోను ప్రార్థించ మనవి.

- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటి పేజీ తరువాయి.....)*

స్థాపించలేదు. దేవుని చెంతకు చేరే మార్గాన్ని, దేవుని మహిమను లోకానికి తెలియజేశారు. తన గ్రంథంలో మానవశాస్త్రాలకు అందని ఎన్నో గొప్ప సంగతులు వ్రాయించారు. అవి పరిశోధిస్తున్న విజ్ఞులు ఎందరో ఆయనకు సాక్షులుగా మారి లోకంలో జీవించినపుడు అది దేవుని జ్ఞానమేకాని మానవుని జ్ఞానం కాదని ఒప్పుకొనుట సామాన్యులకు ఆశ్చర్యమే. అట్టి బైబిలు కలిగిన వారిలో మనము ఉండుట ఎంతో ఆశీర్వాదం. అది క్రీస్తు నందు మనకు కలిగిన ఉచిత కృప మాత్రమే. అదే మనకు భాగ్యము. ఎందుకంటే....

**★ మనము క్రీస్తు వారము, క్రీస్తు దేవునివాడు**

పరిశుద్ధుడైన దేవుడు మానవులకు తన పరిశుద్ధ ప్రవక్తల ద్వారా వ్రాయించి ఇచ్చిన గ్రంథమే బైబిలని ఈ లోకము నమ్మునట్లు క్రైస్తవులు ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది మత గ్రంథం కాదని, దేవుని జ్ఞాన గ్రంథమని ప్రకటిస్తూ ఆధారాలతో సహా నిరూపించుటకు ప్రతీ క్రైస్తవుడై బద్ధుడై ఉండాలి. అలా నిరూపించుటకు చదివే అవకాశమున్న క్రైస్తవులందరూ బైబిలును చదివి, ధ్యానించి, గ్రహించి, అనేకులకు బోధించే వారుగా ఉండాలి. కాలాన్ని బట్టి బోధ మారాలి. బోధ జ్ఞానయుక్తంగా ఉండాలి. అధికారం గల ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన బోధ అధికారం గలదై ఉండాలి. అనేకులకు ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఆయన బోధ అధికారము గలదని వ్రాయబడియున్న బైబిలు లేఖనం సదా మన హృదయంలో ప్రేరేపిస్తుండాలి.

అనేకుల బోధలు ఇప్పుడెలా ఉంటున్నాయో మనకు తెలిసిందే. అట్టివారు తమ బోధలు ఎంత వేగిరంగా మార్చుకుంటే అంత మంచిదని గ్రహించాలి. మన బోధలు వినేవారికి ఆలోచింపజేసేవిగా ఉండాలి. మన బోధను గూర్చి ఒక్కరు ఆలోచించినమూ మనం క్రీస్తుకు ఒక ఆత్మను సంపాదించిన వారమే అవుతాము. ప్రభువు చిత్తము నెరవేర్చుటలో మన వంతు పని మనం చేసి ముగిద్దాం. పరలోకానందములో పాలుపంచుకుందాం. ఆయన స్థాపించిన పరలోకరాజ్యం శాశ్వతమైనది. ఆరాజ్య వారసులమై ఈ లోకంలో జీవించుట యేసుక్రీస్తు మనకిచ్చిన గొప్ప భాగ్యం. మన జీవితాంతం ఆ భాగ్యాన్ని కాపాడుకొందాం.


**★ సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయనకీయబడెను. ఆయన ప్రభుత్వం శాశ్వతమైనది. అది ఎన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు.**

పై వాక్య ప్రకారం క్రైస్తవులమైన మనం దేవుని అధికారాన్ని ఒప్పుకుంటూ లోబడుతున్నాం. దేవుడే మానవ రాజ్యాలకు అధికారి. ఆయనే పరిపాలకుడు. ఆయన ఇష్టమే నెరవేర్చుకొనువాడని మనం దేవుని గూర్చి ఘంటాపథంగా ప్రకటిస్తున్నాం. అదే మనకు ఆశీర్వాద కారణమని బైబిలు బయల్పరుస్తున్న సత్యం మనకెంతో ఆధరణ కల్గిస్తుందనుట నిర్వివాదాంశం.

**శకపురుషుడు బిరుదును గూర్చి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికలొస్తే ఆ ఎన్నికల్లో యేసుక్రీస్తు గెలవగలరని మీరు నమ్ముతున్నారా? ఎట్టి పరిస్థితుల్లోను గెలవరని నాకన్పిస్తుంది. దానికికారణం.... గతంలో జరిగిన ఓ సర్వే యేసుక్రీస్తుకు నాల్గవ స్థానం ఆపాదించినట్లు అప్పట్లో కొన్ని పత్రికలు ప్రకటించాయన్నది గమనార్హం.**

<u>లోకోక్తి :</u> ప్రపంచాన్ని చక్కదిద్దాలనే ఆలోచన ఉన్నవారెవరైనా ముందుగా తమ మనస్సును చక్కదిద్దుకోవాలి. అప్పుడే దేనినైనా చక్కదిద్దగలరు. *-ఆంటోని*

# హత సాక్షులు



బ్రదర్
**ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చీపురుపల్లి

మరియు ఆయన అందరితో ఇట్లనెను - ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టు కొనువాడు దానిని రక్షించుకొనును. (లూకా 9:23,24)

ఇతియోపియా పట్టణములో మత్తయి కత్తి ద్వారా చంపబడి హతసాక్షి ఆయెను. మార్కు అలెగ్జాండ్రియా వీధులలో క్రూరముగా యీడ్వబడి ప్రాణమునర్పించెను. గ్రీస్‌లో లూకా ఒలీవ (ఆలివ్) చెట్టుకు వ్రేలాడదీయబడి చంపబడినాడు. కాగా మరుగుచున్న నూనెలో విసిరి వేయబడినా మరణించక (అద్భుతము!) చివరకు పద్మాసులోయలో పడవేయబడి ప్రకటన గ్రంథమును వ్రాసిన పిదప యోహాను నిద్రించినాడు.

అయితే పేతురు రోమాలో తలక్రిందులుగా సిలువవేయబడి చనిపోగా యెరూషలేములో యాకోబు శిరచ్ఛేదనము చేయబడి అశువులు బాసెను. చిన్న యాకోబు మాత్రము ఎత్తైన ఆలయశిఖరమునుండి క్రిందికి విసరబడి కుమ్మరి వాని కర్రతో మరణమగునంతవరకు కొట్టబడినాడు. బ్రతికియుండగానే పదునైన కత్తులతో చర్మము వూడదీయబడి ప్రాణము కోల్పోయినవాడు బర్తొలోమయి. ఇతడే నతనయేలు. నాటి పంజాబు వంటి ఉత్తర భారత ప్రాంతములో కూడా సువార్త సేవలో పయనించినాడట. మరియు అంద్రెయ ఎక్స్ (×) ఆకృతిలోగల సిలువకు కొట్టబడి దానిపై మరణ పర్యంతము సువార్త ప్రసంగము చేసెను.

అటులనే తోమా (థామస్) హతమును గూర్చి మనకు తెలియును. దక్షిణ భారతావనిలోని మద్రాసు (నేటి చెన్నై) పట్టణములో తరుమబడి శూలములతో పొడిచి చంపబడెను. మంచి యూదాను వాడియైన బాణములు వేసి చంపిరి. ఆలాగుననే జనులు రాళ్లతో కొట్టి శిరచ్ఛేదనము చేసి మత్తీయను చంపిరి. బర్నబా సత్నిక అనబడు స్థలములో రాళ్ళతో కొట్టబడి చంపబడెను. పశ్చిమ ఆసియాలో ఫిలిప్పును బలముగా రాళ్ళు రువ్వి చంపిరి. సీమోను పెడరెక్కలు విరువబడి సిలువ వేయబడి దివంగతుడాయెను. అనేక చిత్రహింసలు చేయబడిన తరువాత అపొస్తలుడయిన పౌలు రోమాలో నీరో చక్రవతిచేత శిరచ్ఛేదము గావించబడి మృతిపొందెను.

పైనుదహరించబడిన వారికి పూర్వమే భక్తుడైన స్తెఫను మీద పడి జనులాతని పట్టణపు వెలుపలికి వెళ్లగొట్టి రాళ్లు రువ్వి చంపిరి. (అపొ.కా. 7:57,58)

## లోకోక్తులు

- ◆ జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన మంత్రం.
- ◆ ఈజీవితంలోని అన్ని ఆస్తులకంటే ఖ్యాతిగొప్పది. ఈ శరీరం నశించినా నిలిచేది అదే.
- ◆ పిల్లల్ని కష్టపెడుతూన్నంత కాలం ఈ ప్రపంచంలో ప్రేమ అనేది ఉండటం కష్టం. -డంకన్
- ◆ మరణభయం నుంచి విముక్తి పొందినవారు, ఆత్మజ్ఞానం సంపాదించిన వారు మాత్రమే నిజమైన బలవుంతులు -నికొలస్

**సంపూర్ణ రాత్రి ప్రార్థన**
ప్రతి నెల 2వ మంగళవారం
రాత్రి మున్సిపల్ కళ్యాణమండపం, మల్కాపురం (మెయిన్‌రోడ్ ప్రక్కన) సంపూర్ణ రాత్రి ప్రార్థన జరిపించబడును.
కావున కాపరులారా! మీ సంఘములతో తరలిరండి.
వివరములకు:
94403 70891,
98498 60994



ప్రేమతో ఆహ్వానించువారు
పాస్టర్ యం. మోహనరావు
డైరెక్టర్- క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్
మరియు స్థానిక సంఘముల సహకారంతో....

విశాఖలో... ప్రతి నెల ఆఖరి శనివారం
రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారి
**ప్రసంగాలు !**
**కళాభారతి ఆడిటోరియం,**
మద్దిలపాలెం
**సా॥ 6 గం॥ల నుండి**
అందరూ ఆహ్వానితులే...



విజయనగరంలో & విశాఖపట్నంలో
**CBCNC**
**సమావేశాలు**
వివరాలు ఫిబ్రవరిలో

<u>*లోకోక్తి :*</u> భయం నీచెంత చేరినప్పుడు ఆత్మ విశ్వాసాన్ని మేల్కొలుపు. అప్పుడు భయం నీ దరిచేరదు.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
**SAHITHI CERAMICS**
**ALL WALL & FLOOR TILES**
SANITARY WARE
*#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16*
**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**



**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 10 16-31 జనవరి, 2010

★ ★ ★

# మహిమెవరికిస్తున్నారు?!

ప్రభువునందు ప్రియులకు!

క్రైస్తవుల్లో అనేకులు అతి దీన స్థితిలోనుండి ధనవంతులుగా ఎదిగామని చెప్పుకొనుట వింటుంటాం. కానీ అదే వ్యక్తులు ధనం కల్గిన తర్వాత క్రీస్తుకు మహిమ ఇచ్చుటలో భ్రష్టులైపోతున్నారని లేఖన ప్రేమికులు చెప్తుంటారు. అట్టి వారి జీవితాలు గమనిస్తే ఆ మాటలు యధార్థలేయని గ్రహించగలం. ఏమీ లేని స్థితిలో ఏ పట్టింపులు, ఆచార వ్యవహారాదులు పాటించక కేవలం యేసు భజనే చేస్తారు. ప్రభువు వీరిని నమ్మి తన సేవ బహు ఘనంగా జరుపుతారని 'లోకంలో' ధనవంతుల్ని చేస్తారు. అప్పుడు మొదలవుతుంది వీరిలో భ్రష్టత్వం. అప్పటి నుండి లోకస్తుల మాటలే వీరికి శిరోధార్యం. లోకాన్నే అనుసరిస్తారు. వీరి ఇండ్ల నిర్మాణాల్లో 'వాస్తులు'పాటిస్తారు. వీరి వాహనాలకు 'లక్కీ' నెంబర్లు అని భ్రమపడ్తూ 9,7 టోటల్ సంఖ్య వచ్చేలా నెంబర్లను 'అధిక సొమ్ము' వెచ్చించి కొంటుంటారు. ఇవన్నీ లోకాచారాలు, నమ్మకాలు. అవి వారికి సరి అన్పించవచ్చు. ఆ సంగతి మనకు అప్రస్తుతం; కానీ క్రీస్తునంగీకరించిన వారికి అవసరమా? అన్నదే నా ప్రశ్న.ఎందుకంటే ఆయా నమ్మకాలున్న క్రైస్తవేతరులు మీరు వాస్తుప్రకారం కట్టిన ఇంట్లో ఉన్నారు కాబట్టే బాగున్నారు. లక్కీ నెంబరు గల వాహనం వాడుటచే మీకే విధమైన యాక్సిడెంట్లు అవుటలేదంటే ఎలా కాదనగలరు. అప్పుడు మహిమెవరికి చెందుతుంది? ఆలోచించాలి. మహిమ క్రీస్తుకా లేక లోకాచారాలకా? జవాబివ్వగలరా? ఏమీ లేని వారిని 'లోకంలో' ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన యేసుని విడచి లోకాన్ని వెంటాడుట ఎంత దౌర్భాగ్యం. యేసుపై అట్టి వారికి అపనమ్మిక ఏర్పడినట్లేనా? కడవరకూ యేసుక్రీస్తుప్రభువు కాపాడలేరా? నమ్మిన యేసునే వంచించుట కాదాయిది?! దేవుని ఎవరైనా మోసగించగలరా? లేరు సుమా! అందుకే అట్టి వారికి తదుపరి కాలంలో అనేక కష్టనష్టాలు సంభవించుట చూస్తుంటాం. దానిక్కారణం 'రక్షకుడైన యేసుని' విడచి 'లోకాన్ని' వెంటాడుటయే. క్రైస్తవనాడు పాఠకులు అట్టి వారిని నిలబెట్టి ప్రశ్నించి సరిచేయాలి. అదే మనకు ఆశీర్వాదకారణాల్లో ఒకటి కావాలి. ఒకరిని హెచ్చించు వాడను, తగ్గించువాడను నేనే అన్న దేవుని మాట ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.అప్పుడే మనవల్ల మహిమ ఘనత ప్రభావాలు ఆయనకే చెందుతాయి. అందుకు దేవునికి స్తోత్రము.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

[signature] వై.కె.

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్

# బిడ్డలకు బైబిలునిస్తే బ్రతుకును దేవుడిస్తారు



- వై.ఎల్. రవిరాజు

ప్రియపాఠకులకు.......

నేటి సమాజంలో అనేకులు తమ పిల్లలను సక్రమంగా పెరుగుతున్నామని అనుకుంటుంటారు. లోకంలో ఘనంగా ఉండాలని వారి పిల్లలను పెంచుతున్నారే గాని దేనిని అనుసరిస్తే పిల్లలు ఘనులవుతారో ఎరుగకపోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రతి ఒక్కరు లోకంలో ఘనులవలేరు. ఒకరు ఒక విషయంలో ఘనంగా ఉంటే వారిని తలదన్నేవారు మరొకరు వస్తున్నారు. వచ్చినవారు గొప్పవారా? అని ఆలోచిస్తే వారినీ తలదన్నే వారు ఇంకొకరు వస్తుంటారు. ఇలా చూసుకుంటూపోతే లోకంలో ఒకరిని మించి మరొకరు పుడుతూనే ఉంటారు. అయినా సరే వారి ఘనత భూమి మీద కొంతకాలానికి మరిచిపోవుట సహజం. అందువలన దానిని ఘనతగా భావించుట సమంజనం కాదు. ఘనత అనేది నిత్యమైనదైయుండాలి. ఎవరూ మరువనిదైయుండాలి. ఇవి పిల్లలకు ఉండాలంటే కేవలం దేవునిలోనే సాధ్యం. దీనికి యేసుక్రీస్తువారే మనకు ప్రత్యక్ష ఉదాహరణ, లోకానికి సాక్షిగా ఉన్నారనుట అతిశయోక్తి కాదు. ఆయన తల్లిదండ్రులు ఆయన్ను దేవునిలో పెంచటం తద్వారా ఆయన దేవుని మార్గంలో నడవటం వలన దేవుడే ఆయనను శకపురుషునిగా చేసారన్నది మన నమ్మకం. అది మనకెంతో ఆదరణను కల్గిస్తూ సంతోషింపజేస్తుంది. ఆయన పుట్టి ఇప్పటికీ 2000 సంవత్సరాలు గడిచాయి. ఇప్పటికైనా, మరెప్పటికైనా ఆయనను తలదన్నే వారు వుండరన్నది జగద్విదితం. ఘనతంటే అలా ఉండాలి. అది దేవుడు మాత్రమే ఇవ్వగలిగే ఘనత. ఎప్పటికి మరువలేనిది మరెప్పటికి తిరగరానిది. బైబిల్లో చూస్తే......... దేవుని కోసం బ్రతికిన వారందరూ ఘనత పొందినవారే. వారి పేర్లు వాడకుండా మనం బైబిల్‌ను బోధించలేమని మనకు తెలుసు. పిల్లలను దేవునిలో పెంచితే దేవునిలోనూ, లోకంలోనూ ఘనులుగా పెరుగుతారు. దేవుని కోసం బ్రతికిన వారికి ఆయన ఇచ్చిన ఘనతను మరెవ్వరూ ఇవ్వలేరు. ఎవరూ దానిని అధిగమించలేరు. ఎందుకంటే ఆయన ఇచ్చే మహిమ ఘనతలు వేరెవ్వరూ ఇవ్వలేరన్నది ఇప్పటికే మీరు చదివిన దానిని బట్టి గ్రహించి ఉంటారని నా నమ్మిక. పిల్లలను పెంచే విషయంలో యధార్థత ఉండాలి. ఏదో ఆశించి పెంచితే కడకు అది నాశనానికే దారి తీస్తుంది గాని దేవుని చెంతకు కాదు. తల్లిదండ్రులు 'లోకంలో' పెరిగితే కూమారులు కూడా 'లోకంలోనే' పెరుగుతారన్నది బైబిలు చెప్పిన మాట.

తండ్రియేమి చేయుట చూచునో కుమారుడు అదే చేయునన్నది బైబిలు వాక్యం.

పిల్లలు దేవునిలో పెరగాలంటే తల్లిదండ్రులే ముందుగా " దేవుని ప్రేమలోనూ", "వాక్యంలోనూ" ఉండాలి. వారలా ఉంటే వారి పిల్లలను కూడా దేవునిలో పెంచగలరు. అలా పెంచినప్పుడే దేవుడు ఎవరి కుటుంబానికైనా ఘనత మహిమలను కలుగజేస్తారు. ఆలోచించండి! ఆచరించండి!! అట్టివారే దేవుని ఘనత మహిమ ప్రభావములు యుగయుగములు ఉండునుగాక!! అన్న బైబిలు వాక్యాన్ని పలుకుట సమంజసం. ఏమంటారు?

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

ఈ నెల 31న జరిగే **ఇంటర్‌ఫెయిత్ డైలాగ్** వేదికపై **రెవ.డా. ఎం.ఎ.పాల్** దేవుని వాక్యమును బహు ఘనంగా వివరించేట్లు, తద్వారా ప్రభువు మహిమ పరచబడేట్లు ప్రతి సంఘం ప్రార్థించాలని కోరుతూ....
(సంపూర్ణ వివరాలు మొదటి పేజీలో)

- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు

**క్రైస్తవనాడు చందాదారులకు...!**

**మీ అమ్మాయి, అబ్బాయిల వివాహ ప్రకటనలు, పెళ్లి రోజు, పుట్టిన రోజుల శుభాకాంక్షలు, ప్రభువునందు నిద్రించిన వారి జ్ఞాపకార్థ రోజు తదితర (30X45 ఎమ్.ఎమ్. సైజ్) ప్రకటనలు**

**ఉచితం!**

**చందాదారులు కానివారికి...!**
**ఒక ప్రకటన కేవలం రూ.100/-లు మాత్రమే**
(45 x 45 ఎమ్.ఎమ్.సైజ్‌లో.... )

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టొచ్చు! సెల్ : 9490266640, 9346960601, 9292006116.

## లోకోక్తులు

◆ క్రమమైన జీవితాన్ని అలవరచుకున్నవారు సమాజాన్ని కూడా సక్రమంగా నడిపించలరు.

◆ అణచివేతకు, అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడటానికి మానవుడు చేపట్టిన అతి శక్తివంతమైన ఆయుధం పత్రికా రచన - జేమ్స్ గార్ఫీల్డ్

# విజయనగరంలో పాస్టర్స్ సెమినార్

*25,26 విజయనగరం :* రెవ.పిరిడి పాల్ నిర్వహణలో నార్వే దేశస్థుల బోధనలతో విజయనగరం పాస్టర్ల కూడిక స్థానిక కళ్యాణమండపంలో జరిగాయి. జనవరి 25,26 తేదీల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు కూటములు ఏర్పారచారు. బోధకులు 'పరిశుద్ధాత్మ'కు సంబంధించిన ప్రతి వివరణ ఎంతో చక్కగా ఇచ్చారని పాల్గొన్న కాపర్లు చెప్పుకుంటున్నారు. అదే సమయంలో విజయనగరం పరిసర ప్రాంతాలైన ఊర్లలో మెడికల్ క్యాంపులు కూడా నార్వే దేశస్థులు జరిపారని తెలుస్తోంది. లక్షలాది రూపాయల మందులు సరఫరా చేసారని క్యాంపునిర్వాహకులు మరియు స్థానికులు సాక్ష్యమిచ్చారు. సమాజ సేవా కార్యక్రమాల్తో విజయనగర పరిసర ప్రాంతీయులను ఆకట్టుకొనుటయేగాక కాపర్లను బలపరుస్తున్న రెవ. పిరిడిపాల్ ఎంతైనా అభినందనీయులని చెప్తున్నారు. ఈ పద్ధతి సేవకులకు అన్ని విధాల మాదిరి చూపుతుందని ఆ విధానం ఎన్నదగిందేనన్న సాక్ష్యలు విన్పించాయి. ఆయన వెంట ఉండే కాపర్లనేకులు రెవ. పిరిడి పాల్ చేస్తున్న కార్యాలు తమకెంతో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కల్గిస్తుంటాయన్నారు. రాబోవు రోజుల్లో రెవ.పిడిరి పాల్ అందరికి మరింతగా సహకరించేట్లు తమ కోసం అందరూ ప్రార్థించాలని కోరారు.







ఈ నెల 31న జరిగే **ఇంటర్ ఫెయిత్ డైలాగ్** వేదికపై రెవ.డా. **ఎం.ఎ.పాల్** దేవుని వాక్యమును బహు ఘనంగా వివరించేట్లు, తద్వారా ప్రభువు మహిమ పరచబడేట్లు ప్రతి సంఘం ప్రార్థించాలని కోరుతూ.... (సంపూర్ణ వివరాలు మొదటి పేజీలో)

- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు

# ఎయిడ్స్ రోగులకో ఆశ్రమం

*20,జనవరి, నర్సీపట్నం :* బ్రదర్ తాజుద్దీన్ పర్యవేక్షణలో జె.సి. మెమోరియల్ మెడికేర్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ రోగుల కొరకు ఓ ఆశ్రమం ఫిబ్రవరి నుండి ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ ఆశ్రమంలో చేరిన రోగులకు అన్ని రకాలా ఆదరణ కన్పరుస్తామన్నారు. వారి జీవితంలో నిరాశ అన్నది కన్పడని విధంగా చేయుటకే అధిక ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. వారు మానసికంగా, శారీరకంగా, మరి మిక్కిలి ఆధ్యాత్మికంగా బలపడి జీవిత కాలాన్ని మరింత పొడిగించుకొనేందుకు అవసరమైన మందులూ అందించేందుకు తగు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. తద్వారా వారు ఉన్నంతకాలం సంతోషంగా జీవించేందుకు అవకాశముంటుందని చెప్పారు. ఆశ్రమం నర్సీపట్నం దరి బొడ్డుపల్లి కాలనీలో ఏర్పాటు చేస్తామని చెప్తూ చేరేందుకు ఇష్టపడేవారు 9849704626 మరియు 9849873360 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఏదేమైనా విశాఖజిల్లాలో కేవలం ఎయిడ్స్ రోగులకొరకు ఓ ఆశ్రమం వెలయుట సంతోషించదగిందే! రాబోవు రోజుల్లో ఆశ్రమం ఎయిడ్స్ రోగులను ఎంతగా అక్కున చేర్చుకొని ఆదరిస్తుందో చూడాల్సిందే. బ్రదర్ తాజుద్దీన్‌ను ఎరిగిన వారు మాట్లాడుతూ బ్రదర్ తాజుద్దీన్ ఆధ్వరంలో ఎంతో శుచి శుభ్రతలతో ప్రతి విషయంలోనూ ఆశ్రమం తనదైన ప్రత్యేకతను చాటుకుంటుందంటున్నారు. అందులో ఎటువంటి సందేహమక్కర్లేదని భరోసా ఇస్తూ బ్రదర్ తాజుద్దీన్‌ను అభినందిస్తున్నారు.


బ్రదర్ తాజుద్దీన్ మసీహా
మసీహా మినిస్ట్రీస్, విశాఖి

బీదలను కనికరించు వారు యెహోవాకు అప్పిచ్చువారు

## మదర్ లవ్ రూరల్ పూర్ పీపుల్ వెల్ఫేర్ సొసైటీ

## మదర్ లవ్ అనాథాశ్రమము

చక్రదేవర పల్లి గ్రామం, జంగారెడ్డి గూడెం, ప.గో.జిల్లా

బీదలు దేశములో ఉండక మానరు. అందుచేత నేను నీ దేశములో ఉన్న నీ సహోదరులగు దీనులకును, బీదలకును అవశ్యముగా నీ చెయ్యిచాప వలెనని నీ కాజ్ఞా పించుచున్నాను (ద్వితీ 15:11)

దేవుని ఆజ్ఞకు లోబడి దీవెనలు పొందుదాం

<u>నిర్వాహణ:</u>
**స్వర్ణదీపిక**
W/O **కె. బాబూరావు**
(సువార్తికుడు)


పునాదిరాయి వేస్తున్న దృశ్యం

ప్రఖ్యాత సువార్త గాయకులు


## డా॥ తెరపల్లి విజయకుమార్ గారి

క్రైస్తవభక్తి గీతాలు

మూడున్నర దశాబ్దాల సంగీత సేవలో ఆయన పాడిన క్రైస్తవ పాటలు ఆంధ్రదేశమంతటిలో వేలాదిగా భక్తులను AIR (Visakha), HMV (MADRAS), విశ్వవాణి, సువార్త వాణి, మన్నా FEBA, రేడియో శ్రీలంకల ద్వారా ప్రసారమయి అలరించాయి. ఇప్పుడు సి.డి.ల రూపంలో వాల్యూమ్ 1,2,3లుగా లభిస్తున్నాయి.

వివరాలకు:0891-2747932,9912502470

(విశాఖపట్నం కల్వరి బాప్టిస్టు చర్చిలో మరియు ఫ్లాట్ నెం. హెచ్.-1, ఉమా మహేశ్వరీ గార్డెన్స్, వాల్తేరు, విశాఖ -3లో లభ్యమవుతున్నాయి.)


డా॥ తెరపల్లి విజయ్‌కుమార్, ఫ్లోరెన్స్ స్వర్ణ కుమారి
గాస్పల్ సింగర్స్

## Shalom Leather Works

- COLLEGE BAGS ● SCHOOL BAGS
- TRAVEL BAGS ● LAPTOP BAGS
- CONFERENCE BAGS
- EXECUTIVE BAGS
- BIBLE COVER ● PASTOR BAGS
- COMPLIMENTARY BAGS

*WE MANUFACTURE ALL KINDS OF BAGS*

**M.TIMOTHY**,
*PLOT NO: 6 BEHIND SBH,*
*P.M.PALEM, VSP -530041*
*PH:*

## కావలెను

ప్రతి జిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

# చాకిరేవు

-ఎడిటర్

## ‘లోకంలో’ గొప్పోళ్లే మరి! ‘దేవునిలో’ దౌర్భాగ్యులేమో?! సరిచూసుకోండి!!!

❑ కీస్తులో ‘సర్వీసు’ 30 ఏళ్లకు పైమాటే? ❑ లోకంలో.... జీవితాంతం వరకు ❑ ఆస్తులకేం తక్కువలేదు ❑ సంఘంలో సమాజంలో గౌరవం లేదు ❑ సేవలో భ్రష్టత్వం ❑ సహకారంలో నిత్య దరిద్రం ❑ వాగ్దానాలకు కొదువలేదు ❑ వాగ్దానాలు నెరవేర్చుట లేఖనం నెరవేర్పన్నది గ్రహింపులేదు ❑ ఇట్టివారే దేవునిలో దౌర్భాగ్యులు ❑ ఇవి లేఖన పండితుల చర్చల్లో వినబడే మాటలు; మీరేమంటారు?

★ *వెదజల్లి అభివృద్ధి పొందువారు కలదు. ‘తగిన’ దానికన్నా ‘తక్కువ’ ఇచ్చి ‘లేమికి’ వచ్చువారు కలరు.*

*మీరిట్టికోవకు చెందినవారు కారాదనే మా ఆశ ఆకాంక్ష. మీ స్తోమతను బట్టి ‘తగిన’ దాన్ని మీరివ్వాలి. అంతేగాని ఏదో ఇచ్చాం కదా అని అనుకోరాదు. మన పరిస్థితి, హోదానుబట్టి ఇవ్వగలగితేనే మేలు. లేఖనం చెప్పిన సత్యమది. క్రీస్తు వెలుగులో నడువని, తన వెలుగును లోకానికి ప్రకాశింపనియ్యని ప్రతీ క్రైస్తవులు వెలుగువారమని చెప్పుకున్నా.... వారు చీకటి వారేనని లేఖనం బయల్పరస్తుంది.*

*మనం మహిమనుండి అధిక మహిమ పొందవలసిన వారం. మన వెలుగు (ధనంకాదు) ప్రకాశించాల్సిందే. మీరు దేవుని వలన ప్రకాశిస్తున్నారా? లేక ధనం వలన మీకు గుర్తింపొచ్చిందా? దేవుని వలనైతే అజరామరం. ధనం వల్లనైతే కడకు ఇస్కరియోతుయూదా మరణం తథ్యం. ఇది లేఖన సత్యం. గ్రహించుట అందరికీ అత్యావసరం.* ★ ***ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును.***

## ఇచ్చుట నీవలనైతే.....!

★ **యెహోవా ప్రమాణము చేసియున్నాడు; ఆయన మాట తప్పనివాడు.**

వాగ్దానం నెరవేర్చని వారు లేఖన వ్యతిరేకులే! అందువల్ల మాటిచ్చే ముందే ఆలోచించండి. లేఖన వ్యతిరేకత ఆశీర్వాదాలను దరిచేరనివ్వదు. అందువల్ల ఎంతున్నా మన:శాంతుండదు. ఎందుకంటే శాంతినిచ్చే యేసు (వాక్యం) మీ దగ్గరలేరు కాబట్టి. వాక్య వ్యతిరేక క్రియల్ని మన బ్రతుకుల్లో దినదినం త్రుంచుకొనే అలవాటు చేసుకొనుట మేలు. తద్వారానే దేవుడు తన క్రియల్ని మనయందు లోకానికి కన్పరచి మనల్ని మహిమ పరచుట ‘కడవరకూ’ చూడగలం.

★ **దినమెల్ల ఆశలు పుట్టుచుండును. నీతిమంతుడు వెనుకతీయక ఇచ్చుచుండును**

పై వాక్యము ఏమంటుందో చూశారుగా! రోజంతా ఏదో ఒకటి కొనాలనో, ఇంకా ఇంకా సంపాదించిదాయాలనో ఆశలు పుడుతూనే ఉంటాయి. అలా చూస్తే... సంవత్సరపొడుగునా.... ఇంకా లోతుగా ఆలోచిస్తే జీవితాంతం వరకు ఆశలు పుట్టి దేవుని పరిచర్యలకు ఇవ్వనివ్వదు. అయితే నీతిమంతుడు అన్నమాట ప్రకారం చేయి వెనుక తీయక ఇస్తాడని దేవుడే పై లేఖనం ద్వారా మనకి బయల్పరుస్తున్నారు. దైవానుకూలురై ఆశీర్వాదాలు పొందుతారో లేక దైవవ్యతిరేకులై‘పోతారో’ మీ ఇష్టం!

★ **విశ్వాసఘాతుకుల మాటలు ఆయన వ్యర్థము చేయును.**

మనమిచ్చిన వాగ్దానపూర్వకమాటలైనా, దేవుని కొరకు చెప్పేనైనా, మరింకెలాంటివైనా ఫలించాలంటే మనం దేవుని యెడల విశ్వాసులమైయుండాలి. చెప్పిన మాటలు ఫలంచలేదంటే దాని క్కారణం వారు విశ్వాసఘాతుకులేనన్న మాట! ఇవి లేఖన సత్యాలు. అందరూ గ్రహించి అనుసరించి ఆచరించుటమేలు.

*<u>లోకోక్తి :</u>* జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన మంత్రం. ఈ జీవితంలోని అన్ని ఆస్తులకంటే ఖ్యాతిగొప్పది. ఈ శరీరం నశించినా నిలిచేది అదే.

# ‘క్రైస్తవనాడు ముఖ్యోద్దేశం

మన ప్రభువైన యేసుక్రీస్తుని ప్రకటించుటయే ముఖ్యోద్దేశం

సహోదరులలో ఐక్యతను కోరుట తదుపరిది. అందుకు అందరికీ వాక్యావగాహన తప్పనిసరి. వాక్యమైన యేసుక్రీస్తుని ఎరిగినవారే బలంగా... ఘనంగా... సేవ చేయగలరు.

సేవకుడే కాదు గాని, కుటుంబం యావత్తూ వాక్యావగాహన గలవారై ఉండాలి.

ఈ లోకంలో కేవలం బ్రతుకు తెరువుకే బైబిలు కారాదు. అనేకులను దేవునిలో బ్రతికించడానికే బైబిలని గుర్తించాలి.

క్రీస్తు పేరున ఆస్తులు కూర్చుకొంటూ ‘పోయే’ వారిగా ఉండరాదు. అనేక ఆత్మలను దేవునికొరకు సిద్ధపర్చాలి.


ఎవరికి వారే వరాలున్న వారిగా ప్రకటించుకోక, అందరికీ అన్నీ అనుగ్రహించే పరలోకపు తండ్రియైన దేవునిని, ఆయన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తును మాత్రమే ప్రకటించాలి.

తండ్రి తన బిడ్డలందరి మాటలను ఎలా వినాలనుకుంటాడో.... అలాగే తండ్రియైన దేవుడు లోకంలో పుట్టిన, పుట్టబోవు వారందరి స్వరాలను వినాలనుకుంటారు. కాబట్టి అందరూ ఆయనతో సంభాషించాలి. ఆయన్ను కీర్తించాలి. ఆయన్ను మాత్రమే ఘనపర్చాలి.

ఇత్యాది విషయాలను ప్రకటించుటకే గాక, లేఖనాల ప్రకారం క్రమపర్చు రచనలతో క్రైస్తవనాడు ముమ్ముందుకెళ్తుంది. అందుకు దేవుడే సహాయకుడు. ఆయన కుమారుడైన యేసుక్రీస్తువారే అంతము వరకు మమ్మును స్థిరపరచువారు. అందులో మీరందరూ భాగస్వామ్యులవాలని నా అభిలాష..... ఆకాంక్ష.

కుటుంబం యావత్తూ “సేవలో” ఇష్టపడుతూ, ‘లోకంలో’ కష్టపడుతూ, నిరంతరం వాక్యావగాహన చేసుకొంటూ క్రీస్తును ప్రకటిస్తున్నాం. క్రైస్తవనాడు మరింత విస్తరించేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో క్రైస్తవనాడును గురించియే గాక సహకరిస్తున్న మినిస్ట్రీలను, పాఠకుల కుటుంబాలను సహితం గుర్తుంచుకొనమని సవినయంగా కోరుతున్నాం.

*- ఎడిటర్స్ ఫ్యామిలీ.*



ఈ నెల 31న జరిగే **ఇంటర్ ఫెయిత్ డైలాగ్** వేదికపై రెవ.డా. **ఎం.ఎ.పాల్** దేవుని వాక్యమును బహు ఘనంగా వివరించేట్లు, తద్వారా ప్రభువు మహిమ పరచబడేట్లు ప్రతి సంఘం ప్రార్థించాలని కోరుతూ.... (సంపూర్ణ వివరాలు మొదటి పేజీలో)

**- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు**




ఈ నెల 31న జరిగే **ఇంటర్ ఫెయిత్ డైలాగ్** వేదికపై రెవ.డా. **ఎం.ఎ.పాల్** దేవుని వాక్యమును బహు ఘనంగా వివరించేట్లు, తద్వారా ప్రభువు మహిమ పరచబడేట్లు ప్రతి సంఘం ప్రార్థించాలని కోరుతూ..... (సంపూర్ణ వివరాలు మొదటి పేజీలో)

- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు

# 'ప్రేమసాక్షి' ఆధ్వర్యంలో అమృతధారలు!




***15 జనవరి, విజయనగరం:*** ప్రేమసాక్షి మాసపత్రిక ఎడిటర్ ఐ.సి.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పాటలపోటీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ప్రతి జిల్లాలో ఔత్సాహిక గాయకులచే పాడించి, వారిలోనుండి కొందరిని సెలక్టుచేస్తామని ఐ.సి. అశోక్ కుమార్ చెప్పారు. ఫైనల్ విజేతకు లక్షరూపాయల నగదు బహుమతినిస్తామన్నారు. ఈ కార్యక్రమం టీ.వి.లో వస్తుందన్నారు. ప్రతిజిల్లాలో పాల్గొన్న ప్రతి గాయకుని దగ్గర రూ॥300/-లు ఫీజుగా వసూలు చేస్తున్నారని చెప్తున్నారు. అందులో భాగంగానే స్థానిక సిమ్స్ బాప్టిస్ట్ చర్చిలో పాటలను పాడించారు. వాటిని రికార్డు చేసారు. చర్చి నాయకులు మరియు సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్, ఐ.సి.అశోక్‌కుమార్ తదితరులు వేదికపైనున్నారు. గాయకులకు, ఆహ్వానితులకు చర్చి వారే భోజనాలు ఏర్పాటు చేసారని తెలుస్తోంది. బ్రదర్ ఐ.సి.అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు క్రైస్తవలోకంలో గాయకులుగా కొందరే వెలుగుతున్నారన్నారు. ఇకపై అలా ఉండకూడదని అందుకే మరుగునపడిన అనేక మందిని వెలికి తీస్తున్నామనీ చెప్పారు. అలా వెలుగులోకి వచ్చిన వారే ఇకపై ప్రతీ సభలోపాడే ఏర్పాటు తాను చేస్తానన్నారు. ఆయన అనుకున్నది ఎంతవరకు నెరవేరుస్తారన్నది వేచిచూడాల్సిందే!



## లోకోక్తులు

- భయంతో నీచులు వినయం నటిస్తారు. విజ్ఞులు అభిమానం కొద్దీ వినయం ప్రదర్శిస్తారు.
- ఎదుటి వాణ్ని అణగదొక్కడానికి ప్రయత్నించడం ఆత్మహత్యా సాదృశ్యం. -గాంధీ
- అగ్నిని తలకిందులుగా పట్టుకున్నా దాని జ్వాలలు పైకే ప్రసరిస్తాయి. అలాగే కార్యశూరునికి ఎన్ని ఇక్కట్లు కలిగిన అతని ధైర్యగుణం సడలదు -బెంజిమిన్ ఫ్రాంక్లిన్
- కులం పునాదుల మీద దేన్నీ సాధించలేము - అంబేద్కర్

స్నేహ మ్యారేజి బ్యూరో



ఎస్.ఎఫ్.ఎ. 1-223, ఎస్.ఆర్.ఎమ్.టి.
ఎదురుగా, ఆటోనగర్, బి.హెచ్.పి.వి.,
విశాఖపట్నం -12
email : satyanarayana.ndv@gmail.com




ఫోన్స్ : 9948810378 9493417868

# 'స్వేచ్ఛ' సభల్లో యేసుక్రీస్తుకే మహిమ!



***16 జనవరి, విశాఖ:*** స్థానిక గురజాడ కళాక్షేత్రంలో జరగిన స్వేచ్ఛ సభలు మునుపటి క్రైస్తవనాడు పాఠకులకు విదితమే. చివరిరోజనుకున్న 16వ తేదీన ప్రజాస్పందన బట్టి మరోరోజు పొడిగించారు. ఇది ఆహ్వానించదగిన పరిణామమనే భావించాలని విశ్వాసుల అభిప్రాయం. ఇప్పటి వరకు ప్రకటించిన రోజులే ప్రజల హాజరులేక వెలవెలబోతున్న సభలెన్నో చూశాము. ఈ సభలు మాత్రం మరో రోజు పొడిగించి మేలు కల్గించారని తమ అభిప్రాయం వెలిబుచ్చారు. పొడిగించిన రోజు ఆదివారమగుట కూడా కలిసొచ్చిందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. నిర్వాహకులు సభలద్వారా క్రీస్తుకే మహిమ కలగాలని ఆశించారు. అందుకు తగిన విధంగానే ఏర్పాట్లు చేసారని చెప్పుకున్న వారెందరో! అలాగే వేదికపైకి ప్రముఖులుగా గుర్తింపబడిన వారిని పిలిచి కూర్చోబెట్టుట ఆనవాయితీ! దానికి భిన్నంగా నిర్వాహకులు వేదికపైకి ఎవరినీ ఆహ్వానించలేదు. ఇదో కొత్తఒరవడికి నాంది పలకొచ్చనే చర్చలు జరిగాయి. నిర్వాహణ బాధ్యత తీసుకొన్న బ్రదర్ సామ్యూల్ తాటికొండ మాట్లాడుతూ మేమనుకున్న విధంగానే సభలు నిర్వహించగలిగామని భావిస్తున్నామన్నారు.సభ ప్రారంభంలో వేదికపై నర్తించుట తనకు నచ్చలేదన్నారు. క్రైస్తవ సభల్లో ఇకపై అటువంటి డాన్సులు లేకుంటేనే మేలని తన అభిప్రాయాన్ని అనేకుల వద్ద వెలిబుచ్చారట. ఇకపై తమ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఏ సభైనా క్రీస్తుకే మహిమ తెచ్చే విధంగా ఉంటుందన్నారు. అటువంటి డాన్సులు ఇకపై తమ సభల్లో కానరావన్నారు. అలాగే జరిగిన సభల్లో విశ్వాసులకేమైనా అభ్యంతరమనిపిస్తే తమకు నిరభ్యంతరంగా తెలియపర్చవచ్చన్నారు. తాము సరిచేసుకొనుటకే అధిక ప్రాధాన్యతనిస్తానన్నారు. చూడాలి మరి! రాబోవు రోజుల్లో యేసుక్రీస్తుకే మహిమకరంగా సభలెలా జరుపుతారో.







బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# అతిశయం

-వైకెయార్

★ **అతిశయించువాడు "ప్రభువు" నందే అతిశయింపవలెను.**

ప్రియులారా!

పై వాక్యం ద్వారా బైబిలు ఎంతో స్పష్టంగా చెప్తుంది క్రైస్తవులు అతిశయించవచ్చని. బైబిలు ద్వారా దేవుడు మనకిచ్చిన ఇట్టి ఆధిక్యతను మనం ఎలా సద్వినియోగపర్చుకోవాలని ఎరుగుటయే ఈవ్యాసోద్దేశయం. క్రైస్తవులకు అతిశయంకూడదని మనమనేకసార్లు బోధల్లో వింటుంటాం. కాబట్టి మనం ఎప్పుడు అతిశయించాలి? ఎప్పుడు అతిశయించకూడదు? లేఖనాలప్రకారం చూస్తూ సాగుదాం. ప్రభువునందు ఎలా అతిశయించాలో తెలియజేయులేఖనం చూడండి.

★ **.....కాగా "క్రీస్తుయేసును" బట్టి "దేవుని విషయమైన సంగతులలో" నాకు అతిశయాస్పదము కలదు**

పై వాక్యం క్రీస్తుయేసుని వల్ల అతిశయించు అవకాశం మనకుంది. అది దేవుని గూర్చి తెలుసుకొనుటకును, తెలియని వారికి తెలియజేయుటలోను మనలో ఇతరులకు కన్పడాలి. అందువల్ల మనకు లోకంలో కలిగిన వస్తువాహన సంబంధ విషయాలలో వాటిని లేనివారితో పోల్చుకుంటూ అతిశయించరాదని తెలుసుకోవాలి. లేఖనం ఏమి చెప్తుంది? క్రీస్తుయేసును బట్టి అనగా శరీరధారియైన వాక్యాన్నిబట్టి అనగా బైబిలునుబట్టి దేవుని సంగతులను సంపూర్ణంగా ఎరగవచ్చును. ఆలాగు మనమెరిగిన సంగతులు ఎంత ఉన్నతమైనవో అనేకులకు తెలియపర్చాలి. మనకు తెలిసిన "సంగతులే" ఎంతో ఉన్నతంగా లోకులకు కన్పడితే, దేవుడెంత ఉన్నతుడో లోకం ఆలోచించుటకు అవకాశం ఇచ్చినవారం మనమే అవగలం.అలా మన మగుట మనకాశీర్వాదం కాదంటారా? ఆలోచించండి!

★ **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు... జ్ఞాని తన జ్ఞానమును బట్టియు శూరుడు తన శౌర్యమును బట్టియు అతిశయింపకూడదు. ఐశ్వర్యవంతుడు తన ఐశ్యర్యమును బట్టి అతిశయింవకూడదు. అతిశయించువాడు దేనిని బట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసి కొనుటను బట్టియే అతిశయింపలెను; అట్టివాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

★ **అంతేకాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము "దేవునియందు" అతిశయ పడుచున్నాము.**

★ **దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయ పడుచున్నాము.**

★ **శ్రమలయందును అతిశయపడుదము**

★ **మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుటలేదు గాని హృదయమునందు అతిశయపడక పై రూపమునందే అతిశయపడువారికి ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు అధికారము కలుగవలెనని మా విషయమై మీకు అతిశయాస్పదము కలిగించుచున్నాము.**

★ **ఇతరుని బట్టి కాక తనను బట్టియే అతనికి అతిశయము కలుగును.**

★ **మాకు అనుగ్రహించిన అధికారమును గూర్చి నేనొకవేళ కొంచెము అధికముగా అతిశయపడినను నేను సిగ్గుపరచబడను.**

ప్రియులారా! అతిశయమును గురించి దేవుడు బయల్పరిచిన అనేక సంగతుల్లో కొన్నింటిని మీరు చదివారు. కాబట్టి ఆయా లేఖనాలను గౌరవిస్తూ జీవితాన్ని సాగించాలి. అందుకు తగు సహాయం ప్రభువు చేస్తారన్నది లేఖన భరోసా. మనమెప్పుడైనా ఎవరిపైనైనా అతిశయం చూపించాల్సివస్తే లేఖనానుకూలంగానే ఉండాలి సుమా! అతిశయమన్నది మనలో ఎవరికైనా 'లోకంలో' కల్గిన వాటిని బట్టి ఉండరాదన్నది ఎరగాలి. వాక్యంలో ప్రతీ దినం ఎదుగుతూ దేవున్ని మరెక్కువ తెలుసుకుంటుండాలి. అలాంటివారికి అంతటా అన్నిటా దేవుడే సహాయకుడు కాగలరు. అట్టి వారు అతిశయించినను తమకు కల్గిన వాక్యాన్ని బట్టే అతిశయిస్తారనుట నిర్వివాదాంశం.

ఈ నెల 31న జరిగే **ఇంటర్ ఫెయిత్ డైలాగ్** వేదికపై రెవ.డా. **ఎం.ఎ.పాల్** దేవుని వాక్యమును బహు ఘనంగా వివరించేట్లు, తద్వారా ప్రభువు మహిమ పరచబడేట్లు ప్రతి సంఘం ప్రార్థించాలని కోరుతూ.... (సంపూర్ణ వివరాలు మొదటి పేజీలో)

- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు

ప్రభువునందు ప్రియులకు! ఇప్పటి వరకు అనేకమైన వివరణలు చదివారు. ఇకపై మరింత వివరణలు ఇస్తాం. చదివి బలపడండి! ఇంకా ఎక్కువ తెలుసుకొనేందుకు మీ ప్రశ్నలను సంధించండి. తగు జవాబులు ఈ శీర్షికలో వచ్చేట్లు చేయుటకు మీరే కారణమవగలరు. క్రైస్తవనాడు మరింత విస్తరించేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమని కోరుతున్నాం. -ఎడిటర్

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## మన గ్రహాలు ప్రస్తుతం 8



*తెలుగు & ఇంగ్లీషులో వాటి పేర్లు :*

1.బుధుడు (మెర్క్యూరి), 2. శుక్రుడు (వీనస్), 3. భూమి (ఎర్త్), అంగారకుడు /కుజుడు (మార్స్), 5. గురుడు/బృహస్పతి (జూపిటర్), 6.శని (శాటర్న్), 7. వరుణుడు (యురేనస్), 8. ఇంద్రుడు (నెప్ట్యూన్)

## క్రీస్తు పూర్వం నుండి ఇప్పటివరకున్న చెట్టు!

ప్రపంచంలో అతి ఎత్తైన చెట్లు రెడ్‌వుడ్ చెట్లు వీటి ఎత్తు సుమారు 300 అడుగులు పైనే. వీటి జాతిలోనే హై పెరియాన్ అనే చెట్టు పొడవు 379.1 అడుగులు. ఇదే ప్రపంచంలో అతి ఎత్తైన చెట్టుగా రికార్డు సృష్టించింది. రెడ్ వుడ్ చెట్లలో ఉన్న కొన్ని యేసుక్రీస్తు కంటే ముందే పుట్టినవట. అంటే సుమారు 2వేల సంవత్సరాలకు ముందువన్నమాట. వీటి శిలాజాలను బట్టి ఇవి సుమారు 16 కోట్ల ఏళ్ల నుంచి భూమ్మీద ఉన్నాయని చెప్తున్నారు. చెట్టు పూర్తిగా ఎదిగే సరికి దాని మొదలు చుట్టు కొలత సుమారు 80 అడుగులు ఉంటుందట.

లోకోక్తి : శాంతి నీ మనసు నుంచే పుట్టాలి. దాని కోసం బయటెక్కడో వెతకకు

- బుద్ధుడు

## టిప్స్


- ❖ కప్పులపై పడ్డ టీ, కాఫీ మరకలు పోయేందుకు టేబుల్ సాల్టు వేసి రుద్దాలి.
- ❖ ఆకు కూరలు, ఆకుపచ్చని కూరగాయలు ఉడికించేటప్పుడు చిటికెడు పంచదార వేయండి. కూర పచ్చదనం కోల్పోకుండా రుచిగా ఉంటుదట!
- ❖ బ్యాగు జిప్ గట్టిగా పట్టినట్టుంటే సబ్బును అంచుల వెంబడి రాయలి
- ❖ కొవ్వొత్తులను వెలిగించే ముందు వాటి పైభాగాన కాస్త ఉప్పురాస్తే ఎక్కువ సమయం వెలుగుతాయి.
- ❖ పువ్వు మధ్యలో రెండు చుక్కల కొబ్బరినూనె వేస్తే వాజులో అమర్చిన గులాబీలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.
- ❖ ఇడ్లీరేకులపై పల్చటి వస్త్రం పరవండి. ఆ తర్వాత పిండి వేస్తే... ఇడ్లీలు మృదువుగా వస్తాయి.
- ❖ కాకరకాయ చేదు పోవాలంటే.... తరిగిన ముక్కల్ని అరగంటసేపు బియం కడిగిన నీటిలో ఉంచండి.
- ❖ జీడిపప్పును బాణలిలో దోరగా వేయించి ఆ తర్వాత డబ్బాలోకి తీయండి ఇలా చేయటం వల్ల జీడిపప్పు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.

- ❑ ఒక నక్క రోజుకి 1 కిలో మాంసాన్ని తింటుందట
- ❑ నక్కల్ని పవిత్రంగా భావించి పూజించేది జపాన్ వారు
- ❑ నక్కలు ఏదైనా జీవులను పట్టుకుని తర్వాత కొంతసేపు వాటితో చెలగాటమాడిన తర్వాతనే తింటాయట
- ❑ నక్కల్లో ఇప్పటికి 25 జాతులున్నాయంటారు
- ❑ నక్కను ఇంగ్లిష్‌లో Fox అంటారు. వీటిలో మగ నక్కను Dogఅని ఆడదాన్ని Vixen అని పిలుస్తారు. నక్కల గుంపును Skulk అంటారు

పావురానికి ఉన్న ఎముకల బరువుకన్నా దాని కున్న ఈకల బరువే ఎక్కువ



## గ్రీటింగ్ కార్డులు




- ❑ ప్రపంచవ్యాప్తంగా గ్రీటింగ్ కార్డులను 60 శాతం క్రిస్మస్ పండుగకే అమ్ముడవుతున్నాయి.
- ❑ ప్రతి సంవత్సరం ఆన్‌లైన్ ద్వారా 50 కోట్ల గ్రీటింగ్ కార్డులు బట్వాడా అవుతున్నాయట!
- ❑ అతి చిన్న గ్రీటింగ్ కార్డు తయారు చేసింది బెల్జియంలోనైతే, అతి పెద్ద గ్రీటింగ్ కార్డు తయారు చేసింది ఆగ్రాలో దాని పొడవు 127 మీటర్లట.

The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

St. Luke's School of Nursing Estd.1988
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)
Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A Pass in (10+2/ Inter / V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)





St. Luke's College of Nursing (female)
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

Smt. Vijaya Luke College of Nursing male & female
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)
Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2/ Inter (with Physics, Chemistry and Biology as optional subjects) or Inter Vocational Nursing with 45% in (PCBE)
Age : 17-35 years

St. Luke's MPHW (F) Training Center
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.Hyd.)
Course offered: MPHW (F)
Duration :18 Months
Eligibility : A pass in 10th Class
Age :17-35 years (candidate should be medically fit)

Practical training at all Govt. and Corporate Hospitals at Visakhapatnam

At The Lab Students engrossed in practical training



Years of Nursing Excellence 1988 20 2008
Lukes
GOD'S OWN PEOPLE



St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-2565364, Fax: 0891-6616414,
Cell: 99483 41499, 99483 41496
web: stlukes.ac.in Email: preethumluke@hotmail.com

Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com

RNI APTEL / 2006 / 17980

★ నా పక్షమున వ్యాజ్యమాడి నన్ను విమోచింపుము



# యూదుల బోధలకు వేదికైన బేతని



బోధిస్తున్న యూదామత ప్రవిష్టుడు & తర్జుమా చేస్తున్న రెవ.జి. జాన్‌పీటర్ మరియు వేదికపై ఆశీనులైన నాయకులు

***25,26 జనవరి, పి.యం.పాలెం:***


రిపబ్లిక్ డే సందర్భంగా భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఇశ్రాయేలు పార్లమెంటు సభ్యుడు మరియు బృందంచే బేతని సంస్థవారు రెండు రోజులు కూటములనేర్పరచారు. విశాఖలో ప్రముఖులైన వారిని కూటముల ముందు రోజు ఏర్పాటుచేసిన విందుకు సంస్థ అధ్యక్షులైన రెవ.డా. పి. యేసుపాదం ఆహ్వానించారు. మరుసటి రోజు ఉదయం యూదామత ప్రవిష్టుడు, రాజకీయ నాయకుడు, పార్లమెంటు మెంబరైన ఓ బోధకుడు వాక్యాన్నందించారు. ఈ మీటింగుకు విశాఖలోనున్న అనేకమంది కాపర్లు, నాయకులు హాజరయ్యారు. మీటింగుల అనంతరం మొదటిరోజున రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికే 'బేగులు' అందించారు. బోధలు వాటిపై కాపర్ల అభిప్రాయాలు, తర్జనభర్జనలు ఫిబ్రవరి సంచికల్లో సంపూర్ణంగా క్రైస్తవనాడు పాఠకులు చదువగలరు.


రెవ.డా. పి. యేసుపాదం


⇧ హాజరైన నాయకులు, కాపర్లు ⇩



ప్రార్థిస్తున్న రెవ.డా. ఎం.ఎ.పాల్





ప్రార్థిస్తున్న రెవ.డా. ఎం.ఎ.పాల్

## లోకోక్తులు

- ◆ పిల్లల్ని బాగుచేయాలంటే వారిని సంతోషపెట్టమే ఉత్తమ పద్ధతి- ఆస్కార్ వైల్డ్
- ◆ అహం వల్ల ఏర్పడే అంధకారం చీకటి కంటే దట్టమైనది - గాంధీ
- ◆ కష్టాలను మించిన గురువులేడు - డిజ్రేలి
- ◆ ఒక లక్ష్యంతో కృషిచేసే ప్రతి వ్యక్తికీ నేడు కాకపోతే రేపైనా బాగుపడే అవకాశం వచ్చితీరుతుంది -అబ్రహాం లింకన్

ఈ నెల 31న జరిగే **ఇంటర్ ఫెయిత్ డైలాగ్** వేదికపై రెవ.డా. **ఎం.ఎ.పాల్** దేవుని వాక్యమును బహు ఘనంగా వివరించేట్లు, తద్వారా ప్రభువు మహిమ పరచబడేట్లు ప్రతి సంఘం ప్రార్థించాలని కోరుతూ.... (సంపూర్ణ వివరాలు మొదటి పేజీలో)

- క్రీస్తు శిష్యులు & విశ్వాసులు

★ యెహోవా, నాతో వ్యాజ్యమాడువారితో వాజ్యమాడుము నాతో పోరాడువారితో పోరాడుము

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20